కాగడా

అక్బర్ సలీం చిత్రం: ఎన్.టి.
నాగేశ్వరరావుతో పర కా
ఎన్నికల్లో సినిమా నటుల
ప్రముఖ తారలు: ఎన్నిక

కమ్యూనిస్టు నుంచి కాగడాకు రిపోర్టర్లు



లకుప్ప చి 'లిపి' కృష్ణుడు


త వుంది. 'చెప్పేవి
రేవి....' మరేవోనట!
ఖల ప్రవర్తన సరిగ్గా
ముఖ్యంగా మూడున్నర
గా వెలుగొందుతున్న
ప్రవర్తన! ఆయన కథ
కుంటారట! కాని 'కళ్ళ
కథ చదివాడో, ఏమో?!
ష్ణుడుకు 'గ్రీన్‌సిగ్నల్'
షుడులో అరవ వాస
కథ!
ట్రుక
యో
వుం
లిపి
ముఖ
తరు
ద్ద బిజీ
వ్యాపారం
్వరరావు
మెడికల్
'రాగింగ్'
, ఆయన
రు! పవిత్ర
చిలిపి
టలతో, అమ్మా
తో అపవిత్ర మవు
మాన్యం వారు ఎందు
కాదు.) హీరోగారు
క హీరోయిన్! హీరో
ఇది శ్రీ రామానాయుడు
రోయిను వాణిశ్రీ అని
లేదు ఆమెతో ఒక కల
. (పాటతో సుమా!)
అక్కినేనిని, వాణిశ్రీ
పాత్రలు కనిపించ
ల పేర్లే వ్రాస్తున్నాను.
క్కినేనికి బుద్ధివచ్చి
వాత వాణిశ్రీ ప్రేమలో
ప్రేమలో వాణిశ్రీ
ప్రేమలో మరొకరు)
న కుటుంబకథ, తన
చెబుతుంది. అక్కి
హతరిస్తా

కుడు శ్రీ సుబ్బారావు. ప్రక్కన నివాస యోగ్యమైన స్థలం ఉన్నా కూడా నాయికను తడపడం, ప్రేక్షకులను తడిపించడం సినిమాల (ముఖ్యంగా తెలుగు సినిమాల) లక్ష్యం గనుక వాణిశ్రీని తడిపి, ఆమె ఒంపు సొంపులను మరింతగా చూపించడంలో కృతకృత్యుడయాడు దర్శకుడు.

నాయికా, నాయకుల ప్రేమ అలా అలా సాగిపోతూ ఉండగా, మధ్యలో విలన్లు ఆమెను (వాణిశ్రీని) ఎత్తుకుపోయి 'వంతుల వారీగా' అనుభవించాలనే పథకం వేసుకొని, పథకంలో ముందు భాగంగా సత్యేంద్రకుమార్ ఆమెను అనుభవిస్తాడు. (తొలి అనుభవం ఆమెది. అదృష్టవంతుడు సత్యేంద్రకుమార్ !) తరువాత మరొకడు వస్తాడు. వాణిశ్రీ ఉపాయంతో 'గ్లాసువిండో'ను పగులగొట్టి గాజుముక్కతో ఆ దుండగుణ్ణి పొడిచేస్తుంది. ఈ ఉపాయం ముందే తట్టివుంటే కనీసం 'శీలం' దక్కివుండేది! అలా చేస్తే కథ జరగదు. హీరోగారి త్యాగాలకు అవకాశం ఉండదు. యీలోగా దుండగుల స్థావరం తెలుసుకుని హీరో వచ్చేస్తాడు. చెడిపోయిన వాణిశ్రీ హీరోగారికి అర్పణ కావటానికి ఇష్టపడదు. హీరోయిన్ హీరోనుచూసి, అతను కేక వేస్తుండగానే చేతిలో వున్నగాజుముక్కతో పొడుచుకుని తన గుడ్డితల్లి ఇద్దరు చెల్లెళ్ళు తమ్ముళ్ళ గురించి చెప్పి కన్ను మూసేస్తుంది (హీరో, హీరోయిన్‌ని చూసేముందు దుండగులతో ఫైటింగ్ చేస్తాడులెండి!)

వాణిశ్రీ కుటుంబాన్ని ఆదుకోటానికి అక్కినేని బయలుదేరతాడు. హీరోయిన్ ఛస్తే ఆటేముందని ప్రేక్షకులు 'లేచే' ప్రమాదముంది గనుక, వాణిశ్రీనే హీరోయిన్ చెల్లెలుగా ప్రవేశ పెట్టాడు దర్శకుడు. ప్రవేశపెట్టి 'మరో వాణిశ్రీ వుంది. మీరు ఇంటికెళ్ళ నక్కరలేదు' అని విశ్రాంతి చూపిస్తాడు. అక్కడ్నుంచి హీరోగారి త్యాగాలు మొదలు! వాణిశ్రీ కుటుంబం 'బీద'ది అని హీరో తెలుసుకుంటాడు. (కానీ వాణిశ్రీ మెడికల్ కాలేజీ విద్యార్థిని గదా, ఆమె ఖరీదైన చీరలు కట్టుంది గదా ? అని ప్రేక్షకులు సందేహ పడకూడదు, వాణిశ్రీ చెప్పిన ప్రకారం ఆమె మరణించినట్లు ఆమె కుటుంబానికి తెలియనివ్వడు. (వాణిశ్రీకి తండ్రి, నాగేశ్వరరావుకు తల్లి లేరని వేరే చెప్పనక్కరలేదనుకుంటాను.) ఆగ్రామంలో హీరోయిన్‌గారి ఆశయాల సిద్ధికై ఆమె పేరుమీద 'వాణి హాస్పిటల్' (బేటరీ ఫాక్టరీ కాదు) ప్రారంభిస్తాడు. (అప్పటికి హీరో మెడిసిన్ పూర్తిచేయకుండా, హౌస్ సర్జన్ పూర్తి చేయకుండా, ప్రాక్టీసు పెట్టి ప్రక్కన యం. బి. బి. యస్. ఎలా తగిలించుకున్నాడా అని సందేహపడకూడదు!)

(తరువాయి 3 వ పేజీలో)





ఇటీవల కళ్యాణి అనంతపురం హరిజన సంక్షేమ నిధికిగాను తన నాట్య విన్యాసాలతో ఒక వూపువూపి చక్కా వచ్చింది అచ్చటి ప్రేక్షకుల్ని. ఆవు పక్కన దూడలా బేబీ డాలీకూడా కళ్యాణి సుందర సంపదతో పోటీ పడవచ్చు త్వరలోనే అన్న సూచనలు ప్రారంభమయాయి. ప్రజల్లో 'సినిమా తార' నాట్యానికున్న విలువ ప్రొఫెషనల్స్‌కు అంతగా లభించకపోయినా చాకచక్యంగా దున్నుకుపోతోంగి యీనృత్య కళ్యాణి !

ఎడిటర్స్ మెయిల్

కె పురుషోత్తమపాత్రో—విశాఖ

రావుగోపాలరావుతో ఒక ఇంటర్వ్యూగాని లేదా పరకాయప్రవేశంగాని చెయ్యండి మరోసారి!?

రెండు మూడుసార్లు ఫోన్ చేశాను. 'చూసి చెబుతాం' అని చెప్పి యింట్లో వాళ్ళు 'లేరండి' అని చెబుతున్నారు. పాత పరిచయస్తుడు ఫోన్‌చేస్తే 'లేనని' చెప్పించేస్తున్నాడట డబ్బడుగుతారేమో అన్న భయం కొద్దీ!

యం. రోశయ్య—బండ్లవారిపాలెం

పతిసావిత్రి పోయింది. మేలుకొలుపూ బాగుండలేదు. గత సంచికలో మీరు రాసినట్టు రామారావుకు రోజులు మారడం లేదు గదా ?

చక్రం తిరుగుతూవుంటుంది. అది ఆగదు. కాని బాగున్నరోజుల్లో దాన్ని మనమే తిప్పుతున్నాం అనుకుంటాం! అదే గమ్మత్తు !

జయమాలిని మరీ బరి తెగించిపోతోంది, ఇంకా ఏముందని ?

ఇక ఏమీలేదని తెలిసినప్పుడే మనిషి మరింత బిగింపూ మొరాయింపూ గాంభీర్యం ప్రదర్శిస్తాడు. పరస ఫెయిల్యూర్స్ తీసిన ఓ పెద్దమనిషి 'యిలా రాశావేమిట'ని దబాయించబోయాడు నన్ను ! మంచివాడికి చెడ్డరోజులు రావు !

మీరు వ్రాసినట్లుగా చిలిపి కృష్ణుడులో మోహిని మహ నాజూగ్గావుంది. అసున్నితమైన అందాలు సమ్మోహనంగావున్నాయి. ఆమెకు మీ సలహా ?

అర్ధాంతరంగా అందలా లెక్కేస్తున్న యీ కాలపు ఆడతారలు సలహాలను అపేక్షించరు! సెలక్షన్ తర్వాత ఏపిల్ల బాగుందని నాయుడుగారు నన్నడిగితే ఆయనకు అంతకుముందే నచ్చిన మోహినినే నేనూ సెలక్ట్‌చేశాను. అదే తప్పయింది—మళ్ళీ కనిపించలేదు. జర్నలిజాన్ని 'ఆఫ్టాల్! జర్నలిజం' గా చేశారు యీనాటి జర్నలిష్టులు అస్తమానూ వాళ్ళచుట్టూ తిరిగి ! ఇప్పుడు అందంగా కనిపించడంలేదు నా కామె ?

పేరకంహరిగోపాలరావు—విజయవాడ

బేబీ (కుమారి) పద్మినికి నాగేశ్వరరావూ రామారావులతో నటించడం చిరకాల వాంఛట? ఏమిటి యీ కాలపు పిల్లలకి యీ ముసలి చేస్టు ?

శృంగారమన్నది 'పెద్ద' వాళ్ళతో జరిపినప్పుడే సినిమా ఆడదానికి 'మార్కెట్' మంచిదార్లో పడుతుంది. బేబీ కుమారిగా రూపు తీసుకునేప్పటికే చేస్టులో ముసలివాసన వచ్చేసింది! ఇది కొత్తకాదు!

తేలిగ్గా వుండే అతిచిన్నపిల్ల పెద్దపెద్ద భోషాణమంత బరువుల్ని సులువుగా భరించేస్తోంది. ఇది ఎలా సాధ్యం?

ఎలక బోనులోకి యీజీగా దారిచేసుకుని చేరేంతవరకే ఏబాధైనా. ఆ దారి సవ్యంగా దొరికేందా తక్కిన బరువెంతున్నా బాధలేదు. చిన్న చిన్న పట్టాలు పాతిక పెట్టెల బండిని భరించడంలేదూ ?

పి. సుబ్బణాచారి—రాజమంద్రి

నూతననటి తాళ్ళూరి రామేశ్వరి మీద మీ అభిప్రాయం ?

తొలిచిత్రం తొలిరోజు షూటింగుకే 'పాత' బడిపోతున్నారిప్పటి తారలు. 'నూతన'త్వం నాకెక్కడా కనబడ్డం లేదు !

జయసుధకు జయబాధురికీ తేడా?

జయబాధురి చీరలో రెండు కాళ్ళున్నాయంటే నమ్మకం కలగదు నాకు! జయసుధ 'స్త్రీ' త్వానికి మారుపేరు!

బ్లూ ఫిలిములు ఎప్పుడైనా చూశారామీరు?

మొన్న మద్రాసులో జరిగిన ఫెస్టివల్ సినిమాల్లో చూశాను అడపా తడపా. అవి చూడ్డానికి అలవాటుపడ్డవాళ్ళు 'అసలు'కు పనికిరారు! వరస్టు చేస్టు!

సమీక్ష

(2 వ పేజీ తరువాయి)

అక్క వాణిశ్రీ చనిపోయినట్లు చెల్లెలు వాణిశ్రీకి తెలుస్తుంది కథ నడవాలి గనుక! గ్రుడ్డితల్లి మెడిసిన్ చదువుతున్న తన బిడ్డను 'చూడా'లంటుంది ! (గుడ్డి తల్లి గదా? ఎలాచూస్తుంది ? అని అడక్కండి) దానికి చెల్లెలు వాణిశ్రీ చేత హీరో నాటకమాడిస్తాడు. 'చిన్న' వాణిశ్రీ సినిమా పిచ్చితో పారిపోయినట్టు నాటకమాడిస్తాడు. 'తిక్క' చేష్టలు చేసే 'చిన్న' వాణిశ్రీ చేత 'ఆత్రేయ' మార్కు 'మనసు' డైలాగులు తెగ చెప్పిస్తారు!

ఇంతలో 'పెద్ద' వాణిశ్రీ మరణానికి కారణమైన విలన్ ప్రభాకరరెడ్డి అదే గ్రామానికి పారిపోయొస్తాడు. పోలీసులు వెంటబడి కాలిస్తే అతడి చేతికి గుండు దిగబడుతుంది. అతను తప్పించుకుని వెళ్ళి ఒక ఇంట్లో ప్రవేశిస్తాడు. విచిత్రమేమిటంటే ఆ ఇల్లు అతడి భార్యదే! సంవత్సరం క్రితం ప్రభాకరరెడ్డి ఇల్లు వదిలి వెళ్తే, గత్యంతరంలేక పల్లెటూరు వచ్చి బ్రతుకుతున్నానంటుంది ఆ భార్య శుభ! ఆ ఇంటి ముందు రక్తపు మరకలు చూసి, పోలీసులతో పాటు, హీరో కూడా ఆ ఇంట్లో ప్రవేశిస్తాడు. శుభ తన భర్తను దాచేసి చేతికి రక్తం వచ్చేటట్లు 'గీసుకుని' ఆ మరకలు తనవేననీ ఎవరూ లోనికి రాలేదనీ బుకాయిస్తుంది. మరి లోపలే వుంటే గుమ్మంముందు మరకలు ఎలా వచ్చాయో మెడిసిన్ చదివిన డాక్టరుగారికి కూడా తట్టదు! తర్వాత భర్త ప్రాణం పోయే పరిస్థితుల్లో ఆ గ్రామంలో వున్న ఒకే ఒక డాక్టరు హీరోగారి దగ్గరకు వెళ్తుంది. ఆ హీరో ప్రభాకరరెడ్డిని చూసి ముందు వైద్యం చెయ్యనని బుకాయించి, 'స్త్రీ' మార్కు డైలాగులకు కరిగిపోయి, వైద్యంచేస్తాడు. చేయి తీసెయ్యక తప్పని పరిస్థితిలో అతని చేతిని తొలిగించే ముందు ప్రభాకరరెడ్డి చొక్కా గుండీలు విప్పి గుండె తడుముతాడు. అక్కడ కొన్ని గుర్తులద్వారా అతను తన అన్న అని తెలుసుకుంటాడు! (ఈఅన్న చిన్నతనంలో పారిపోయాడని చెప్పనక్కరలేదనుకుంటాను.) ఈలోపుగా ప్రభాకరరెడ్డి కొండ గుహల్లో దాక్కోవడం, శుభ అక్కడకు రోజూ పోవడం, ఆమెకు కడుపురావడం, నింద అక్కినేని భరించడం, కట్లు విప్పక ముందే వాణిశ్రీ తల్లికి చూపు రావడం, హీరోను నిందించడం, పెద్ద వాణిశ్రీ చచ్చిందన్న నిజం తెలియడం, తమ్ముడు అక్కినేనిని నిందలనుంచి విముక్తి చేసేందుకు అన్న ప్రభాకరరెడ్డి శుభ 'కడుపు' తానే చేసానని ఒప్పుకోవడం, అతని ఎడ్రస్ (ఎలా తెలుసుకున్నారో) తెలుసుకున్న మిత్రులు అక్కడకు రావడం, రెడ్డి వాళ్ళతో తను కలవననడం, అక్కడ ఫైటింగ్, అక్కినేని అర్జంటుగా రావడం, ఫైటింగ్ చేయడం, పోలీసులు రావడం, విలన్లందరినీ అరెస్టు చేయడం, [illegible]నారాయణ (అంతకు ముందే స్టేషన్లో దిగిన హీరోతండ్రి) తన పెద్ద కొడుకును సమాదరించడం, శుభను తన కోడలుగా (పెద్ద) స్వీకరించడం, అక్కినేని, వాణిశ్రీల వివాహం కావడం—క్లైమాక్స్ సన్నివేశాలు షరామామూలే! వాణిశ్రీ ఫైటింగ్ చేయడం న్యూవేవ్ అయితే, రమాప్రభ, రాజుబాబుల రొమాన్స్ పెట్టి విసిగించకుండా రక్షించాడు దర్శకుడు! ప్రేమనగర్ నిర్మించిన రామానాయుడు యీ చి 'లిపి' కృష్ణుడు నిర్మించడం, స్నేహంలోని మాధుర్యాన్ని వెల్లడిచేసిన సావాసగాళ్ళు దర్శకుని రెండవచిత్రం యిది కావడం గమనించదగ్గవి! అక్కినేని అభిమానిగా నేను సిగ్గుపడుతున్నాను.

—పంతంగి రవీంద్ర శ్రీనివాస్

ఎడిటర్స్ మెయిల్

దావ రవీందర్—జగిత్యాల

బాక్సాఫీసు ఫార్ములాకు చెందిన సెక్సు గుప్పించి పారేస్తూ వాటికి 'ఆర్ట్‌పిక్చర్స్' అని పేరు పెడుతున్నారు మన నిర్మాతలు. ఎంత ధైర్యం వీళ్ళకి ?

వాళ్ళు తీసిందే ఆర్ట్! నిజంగా 'ఆర్టు' కోసం ప్రయత్నిస్తే నెత్తిని చెయ్యి పెట్టడంలేదూ మీరు!

ఉత్తమచిత్రం అని ఒకదానికీ ఉత్తమకథ అని ఒక దానికీ ఎవార్డులిస్తారుగదా? ఉత్తమ కథలేని చిత్రం ఉత్తమచిత్రం ఎలా అవుతుంది?

ఉత్తమకథ ప్రధానంగా గలది ఉత్తమ చిత్రం అవుతుంది. కథ ఎలా వున్నా 'బుర్ర' ఉపయోగించి తీసేదీ ఉత్తమ చిత్రమే అవుతుంది. బుర్రా, కథా రెండూలేని చిత్రాలు ఎవార్డులకు గురౌతాయి !

బొలుసాని అంజిబాబు—జగిత్యాల

ఫిల్మోత్సవ్ చిత్రాలు చూద్దామని వచ్చాను మద్రాసుకు. 5రూపాయల టిక్కెటు బ్లాకులో వంద రూపాయలకు అమ్ముడు పోతోంది. నిర్వాహక వర్గం ఏం చేస్తున్నట్టు ?

బ్లాకులో అమ్మకుందుకే ముందుగా కొనేసి కూర్చున్నారు చాలామంది. కొంతమంది ఆపదిహేను రోజుల్లోనూ పదిహేను వేలు చేసుకోగలిగారు. ఆఖరు రెండు రోజులూ పదిరూపాయల టిక్కెట్లు రెండు రూపాయలకు అమ్ముడు పోయాయి!

ఫిల్మోత్సవ్ చిత్రాలన్నీ మీరు చూశారా? మీరు చూసి వుండకపోతే విచారపడకండి. చాలా చిత్రాలు కేవలం వేస్టు పిలిం!

రామారావుగారు తన నలుగురు కొడుకులతోనూ సినిమా తీస్తారట ?

ఇప్పుడున్న హీరోయిన్లకు పుట్టే పిల్లలతో కూడా తానే నటించాలనుకుంటున్నప్పుడు ఆఅబ్బాయిలకి 'నాయిక' లెవరు దొరుకుతారబ్బా !!

ఇందిరాగాంధీ తన సొంత పార్టీతో సాధించగలిగిందేముంది ?

జనతా రేపు మళ్ళీ అరెస్టు చేస్తే ఆందోళన లేపడానికి ఓగుంపు అవసరమే గదా! అంతకు మించి యింక ఆవిడ చెయ్యగలిగింది ఏదీ లేదు యీ దేశానికి !

ఆంధ్రాలో జనతా రాదు. పందెం కాస్తారా?

కాస్తాను—కాని జనతా దగ్గర తప్పితే మన దగ్గర డబ్బులేదు!

సతీసావిత్రి చూశారా? పరమబోరు! ఎందుకు తీసినట్టు ఆ చిత్రాన్ని ?

'యమగోల' కలక్షన్స్ మరి కాస్త పెంచడానికి! ఆచిత్రం తర్వాత యింక 'యముండ'కు విలువరాదు !



నీడలేని ఆడదిలో ఓమాదిరిగా కనిపించిన ప్రభ ఒంపుసొంపుల్నీ వెనకబరువుల్నీ బహూపదిలంగా పెంచుకుంది. మనిషి ఎదగడం సృష్టి సహజం. పసందైన వెనకలూ ముందులూ మూలలూ ఎదగడమన్నది కృషిలో లభించిన సంతృప్తికి రూపం! 'స్వర్గసీమ లో చూస్తారు ప్రేక్షకులు యీ శ్రీధర్నీ ప్రభనూ !

ఎస్. రవీందర్—పర్కాల

నేను అచ్చు మాధవిలాటి ఓ పిల్లను చూశాను. ఆ పిల్లకు యిష్టముంది గాని భయపడుతోంది. ఎందువల్ల భయం?

భయాలు రకరకాలు. ఏదో ఏదేదో కావాలని వుంటుందిగాని ఎక్కడ నొప్పెడుతుందో నన్నభయం సహజం తొలిఘట్టాల్లో! ఏదైనా జరిగిపోతే ఏ కడుపో గిడుపో వచ్చేస్తే అన్నది మరోభయం. అమ్మా నాన్నా చూస్తే వీపు చిట్లుతుంది, పదుగురికి తెలిస్తే పరువుపోతుంది అన్నది మరోభయం! ఒక్క పట్టుపట్టి ఏగోడచాటుకో లాగేసుకోగలిగితే అన్ని భయాలూ ఎగిరిపోతాయి అయిదు సెకన్లలో. ఆ పార్టీకి యిష్టముందంటున్నారు గనుక ఒంటరిగా చూసి వెనకనుంచి బిగించెయ్యండి!

ఎమ్. కిరణ్‌బాబు—సికింద్రాబాద్

వాణిశ్రీని మేకప్ లేకుండా చూడగలరా జనం? బాపు ధైర్యం ఏమిటి ?

నల్లపిల్లలు మేకప్ లేనప్పుడు నిగనిగలాడతారు మరింతగా! ఆ సెక్స్‌లో ఒరిజినాలిటీ కొట్టొచ్చినట్టుకనిపిస్తుంది. నలుపంటే, నలుపును కల్తీలేకుండా చూడాలంటే నాలాగే యింట్రెస్టు బాపుకికూడా !

బ్రహ్మాండమైన చక్కటి స్టూడియో కట్టుకున్నారు అక్కినేని. హాయిగా రిటైరయి స్టూడియో చూసుకోక యింకా ఎందుకండి యీ క్షేత్రయ్యలూ మహాత్ముళ్ళూ సెక్రటరీలూ ఆత్మీయుళ్ళూ ?

చుట్టూ వందిమాగధులకూ స్తోత్రపాఠాలకూ అలవడ్డవాళ్ళు అవి తగ్గిన రోజున బ్రతకలేరు ! అందుకే యీ పోరాటం !!

విజయలలితకు నిజంగా పెళ్ళయిందా? లేక SITA యాక్ట్‌కోసం పెళ్ళయినట్టు నటిస్తోందా ?

మొన్న తుఫాన్ యాత్రకు వెళ్ళినప్పుడు నటరాజ్ హొటల్లో ఓగదిలో చూశాను (మాతో రాలేదు). ఆ పెళ్ళికొడుకు కోసమే వచ్చిందట అక్కడకు. తనెందుకంత కష్టపడి అక్కడకు రావాలన్నదే అర్థం కాలేదు నాకు!

అక్బర్ సలీం అనార్కలీలు—వీళ్ళంతా ముస్లిములా మార్వాడీలా ?

కమ్మవారు !

పై ప్రశ్నకు కారణం ఆ చిత్రంలో వాళ్ళు ధరించిన కాస్ట్యూములు. ఏమంటారు ?

ఆయన దగ్గర పాత చిత్రాల తాలూకు వందలాది డ్రెస్సులు మూలుగుతున్నాయి. వాటినే అటు సవరించి యిటు సవరించి వాడేస్తూ వుంటారు. ఏ దుస్తులువేసినా భరిస్తారు చచ్చిపోయిన పాత్రలు ! తప్పదు !!

మధ్యలో 'హీరో' కావాలన్న పిచ్చి తలకెక్కకపోతే మోహన్‌బాబు ఆర్. నాగేశ్వరావును మరిపించగల విలన్ అవుతాడు. ఏమంటారు ?

పైకొస్తున్న ప్రతిభావంతుణ్ణి అస్తమించిన ఆనాటి నటులతో పోల్చడం భరించలేన్నేను! మోహన్‌బాబు చిన్న సైజు మహానటుడు !

ఆర్. శ్రీరామచంద్రమూర్తి—వినుకొండ

నాకు తెలిసిన ఒకతని భార్య చాలా అందంగా వుంటుంది....?

అదృష్టవంతుడు! అదేం ఖర్మోగాని నాకు అందరి భార్యలూ అందంగానే వుంటారు !

కాని అంత అందగత్తెను యింట్లో పెట్టుకుని అతగాడు మెరకవీధులూ యిసుక వీధులూ చుడుతూ వుంటాడు. కామెంట్ ప్లీజ్ ?

పచ్చిమిరపకాయ కొరుకుతూ గంజీ అన్నంతో సరిపెట్టుకుని బ్రేవ్వగలరు కొందరు. కొందరికి రెండు ప'చ్చళ్ళూ' రెండుకూరలూ ఓపులుసూ ఓ చారూ నాలుగప్పడాలూ రెండు ఒడియాలూ కూడా కావాలి. వెరైటీ మీద ఆశవుండని మగాడుంటాడా? అలాగే ఆడదానికీ కావాలి—భయం చంపేస్తుందే తప్ప !

శ్రీ వెంగళరావుగారి భవిష్యత్తేమిటి ?

జనతాలో చేరితే ఎవడూ ఏదీ పీకలేడు! కాంగ్రెస్ అంటూ కూర్చుంటేనే వస్తుంది యిబ్బంది. రోజూ ఓ కమీషనుకు సమాధానం చెబుతూ వుండాలి !

జయమాలిని డాన్సు చూస్తుంటే తెగ ఉద్రేకపడిపోతాడు నా స్నేహితుడొకడు. ఆ ఉద్రేకం తగ్గాలంటే మీ సలహా ?

ఓ పదిరూపాయలు సాయంచేసి ఏదో కొంపమీదకు తోలెయ్యండి కాస్సేపు! ఆకలి తీరకపోతే వచ్చే జబ్బులవన్నీ!

కాగడాను ఆడవాళ్ళు చదవరా? అంతగా ఆడవాళ్ళ ప్రశ్నలు రావేమి ?

మగవాళ్ళడిగే ప్రశ్నలే ముచ్చట సృష్టిస్తాయి ఆడదానికి! అంతటితో

(తరువాయి 13 వ పేజీలో)

ఎడిటర్కు మెయిల్

ఎం. ఉషానాథ్—గద్వాల

మేటి దర్శకుడైన దాసరిగారు కూడా అగ్రనటులకు వంతపాడడం చిత్రంగా లేదూ?

వంతపాడేవాడైతే అగ్రనటులు తుఫాన్ విధుల యాత్రకు పోతున్నప్పుడు "ఆ యిరవై లక్షలూ ఒక్క చెక్కుగా వేసేయిస్తాను. అనవసరమైన యాత్ర మానేసి వృత్తిధర్మంగా నిర్మాతలకు సహకరించండి" అని అడగ్గలడా?! వ్యక్తిత్వాన్నీ స్థాయినీ సమపాళ్ళలో రంగరించుకుంటున్నారు!

నన్ను ఒక అమ్మాయి ప్రేమించింది. నేను కావాలని అడిగింది. కాని నాకు ఆమెమీద యిష్టంలేదు....?

ప్రేమించలేనని వుంటే అదివేరు సంగతి. కాని 'కావాలంటే' యిష్టం లేదనడం బుకాయింపు. ఛస్తేనమ్మను. ఏమడగాలో తెలియక ఏదో అడగాలని అడిగిన ప్రశ్నయిది!

దొంగతనం చేస్తే జైలుశిక్ష. కాని కన్నెపిల్ల హృదయాన్ని దొంగిలిస్తే?

రసం పిండి లోపల పారేసుకుంటుంది!

మీ కాగడాలో భాగస్వామిగా చేరాలని వుందినాకు. చేర్చుకుంటారా?

భాగస్వాములున్నారు. డబ్బేలేదు. అది వస్తుంది!

చిలిపి కృష్ణుడులో మోహిని బాగుంది. జర్నలిజం నేర్పకూడదూ? మీకు తోడుగా వుంటుంది?

జర్నలిష్టులతో సాంగత్యమున్న ఆడదాన్ని నమ్మలేరు నిర్మాతలు. కుంపట్లో నిప్పులు దాచుకున్నట్టవుతుంది వాళ్ళ బ్రతుకు!

కె. శ్యామ్—హైదరాబాద్

కాంచనను "శ్రీమతి కాంచన" అని రాస్తున్నారు పత్రికల్లో. ఆమె శ్రీమతి ఎప్పుడైంది?

ఆ పేరు తలపుకురాగానే దర్శకుడు మధుసూదనరావు కనిపించి వుంటాడు ఎదురుగా!

శారద చలం విడిపోయారని వినికిడి?

కొత్తవార్తకాదు! ఈ పరిశ్రమలో ఆర్నెల్లు విడిపోతూ ఆర్నెల్లు కలిసి వుంటూ వుంటారు తారలూ వారి మొగుళ్ళూ. రిలీఫ్ అవసరం!

టి. అమరేష్‌పాటిల్—గద్వాల

మంజుల మొదట తనకు పెళ్ళి జరగలేదంది. తర్వాత నిజంగా చేసుకుంది. అప్పుడెందుకు అబద్ధమాడినట్టు?

వ్యవహారాలు లీగల్‌గా సెటిల్ అయేంత వరకూ అబద్ధాలాడక తప్పదు!

కాగడాను ఎక్కువగా కాలేజీ విద్యార్థులే చదువుతూ వుంటారు. కారణం?



ఆయన అక్కినేని. అంటే మళ్ళీపుట్టిన దేవదాసు. ఆమె మంజుభార్గవి. అంటే మళ్ళీపుట్టిన చంద్రముఖి కావచ్చు. వృత్తి వైభవానికి అవసరమైన ఎస్సెట్సు పాతచంద్రముఖికన్న యీమెకే ఎక్కువున్నాయనడం నిర్వివాదాంశం. యీ చంద్రముఖి వాలకంలో మొరార్జీమార్కు 'మందు మానను' న్న వైఖరి కనబడ్డంలేదు. అతడికిపోసి తను 'పోయించు' కునే లాగే వుంది! విడుదలకు సిద్ధమౌతున్న 'దేవదాసు మళ్ళీపుట్టాడు'లో ఒక దృశ్యం!

జ్యూస్‌వూరే వయస్సు అదే! టచ్ చేస్తే చాలు 'తడి' పుడుతుందా వయసుల్లో. ముసలాళ్ళయితే మూడోసారి చదువుకుంటేతప్ప ముచ్చటకు దిగలేరు!

పెమ్మరాజు రామకృష్ణ—ఉండి

నాగేశ్వరరావు 'గొంతు'లో ఏదో వణుకు వస్తోంది. గమనించారా?

ఆయన లేటెస్టు చిత్రాలేవీ చూడలేదు నేను!

ఏమైనా చిలిపికృష్ణుడు రామానాయుడు గారి మంచి రావలసిన చిత్రం కాదు. ఏమంటారు?

పని పెరిగిపోయినప్పుడు రాతలుగాని చేతలుగాని మెకానికల్‌గా మారిపోతాయి! నేనూ నాయుడుగారూ కూడా జాగ్రత్త పడతాం!

పుష్కలంగా డబ్బుండికూడా సుఖం దొరక్క ఎప్పుడైనా బాధపడ్డారా?

సుఖానికీ డబ్బుకీ సంబంధంలేదు. సుఖమిచ్చేదే డబ్బు కూడా యిస్తుంది మనలో చాకచక్యం వుంటే. సుఖం అన్నది అదృష్టం! డబ్బుతోమాత్రమే రాదు!

కె. వెంకటస్వామి—గద్వాల

శర్మాజీ! మీరుయింకా భానుమతి భానుమతి అనే వూరేగుతున్నారు. వయస్సుమళ్ళిన వాళ్ళ మీద ఏమిటండి యీ వ్యామోహం?

వయస్సులో వున్న రూపాన్ని వూహించుకుంటున్నప్పుడు పెరిగిన వయస్సు అడ్డురాదు. ఏదైనా వూహలోనేవుంది, వుంటుంది!

మాచర్ల ఆనంద్—తెనాలి

అగ్రనటులు ఆర్టిస్టుల సంఘంలో చేరనప్పుడు వారిని సంఘం బహిష్కరించి తక్కిన తారలెవరూ వారితో నటించరాదని ఆంక్ష విధించవచ్చును గదా? అసోసియేషన్ ఆ గట్స్ ఎందుకుప్రదర్శించలేదు?

అప్పుడు ఆర్టిస్టుల సంఘాలు రెండవుతాయి! అమ్మాయిలందరూ అటుపోతారు 'బెల్లం' అక్కడెక్కువ వుందిగనుక!

రామారావును అద్దం పెట్టుకున్నప్పటికీ ఏమాత్రం మెరుగుపడలేదు నాగేశ్వరరావు పరిస్థితి. ఈసారి ఏపథకం వేస్తాడో?

శతృవుల్ని కొట్టే అస్త్రాలన్నీ అయిపోయాయి. ఇప్పుడు ఆత్మరక్షణోపాయం వెతుక్కుంటున్నారు!

ప్రాధాన్యతలేని పాత్రలో కనిపించినా నూతననటి మోహిని చక్కగా వుంది. మీ అభిప్రాయం?

అందరూ అంటున్నారు. 'కక్ష' కొద్దీ తెగతిడుతున్నాను నేను. ఇదే పెద్ద పబ్లిసిటీ అయి పదిపిక్చర్లు రావచ్చు ఆమెకు! అపకారం చేద్దామనుకుని ఉపకారం చేసేస్తున్నామేమిటి దరిద్రం!

జనతా రాకపోతే మీరు 'కిష్కింధ' పత్రిక ప్రారంభించేవారు కాదు, నిజమా అబద్ధమా?

ఇప్పటి జనతానూ అందులో చేరిపోతున్న కాంగ్రెస్‌నూ చూశాక యీ ప్రజలకొక నిష్పాక్షిక పత్రిక అవసరమా అన్న బాధ రగుల్తోంది!

వల్లూరి రామారావు—వేటపాలెం

నాగేశ్వరరావు రామారావుల చిత్రాల్లో ఒక్కటికూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్నట్టు కనబడదు. పైగా యీ యిద్దరూ యిటీవలజరిగిన 'ఫిల్మోత్సవ్'లో పాల్గొన్నట్టు లేదు. వీరి జీవితం 'తెలుగు చిత్రాల్లో నటించడం' వరకే పరిమితమా?

అందుకే 'విశ్వవిఖ్యాత నటసార్వభౌములు' గానూ నటసామ్రాట్లుగానూ 'పేరు' వేసేసుకుంటున్నారు!

ఎస్. విజేంద్రనాథ్‌ప్రసాద్—ఆదోని

మొన్న మా వూరు లేడీస్ అండ్ జంట్స్ స్కౌట్ అండ్ గైడ్స్ వచ్చారు. అందులో కొందరు పిల్లలు స్మార్ట్‌గా కనిపించిన అబ్బాయిలకు కన్నుగీటడం టాటా చెయ్యడం లాటివి చేశారు. గుంటూరు ప్రాంతం అమ్మాయి నాకూ గీటింది. ఏంచేయమంటారు?

వాళ్ళకున్న ధైర్యమూ దిలాసా మీకు లేవుగనుకనే నాదాకా వచ్చింది యీ ప్రశ్న. మొన్న ఆర్టిస్టుల సంఘసభ్యులతో తుఫాన్ యాత్రకువెళ్ళి గుంటూరుకు చేరినప్పుడు చూడానికొచ్చిన కొందరాడపిల్లలు హీరోల్నీ విలన్లనూ వెనకనుంచీ పక్కలనుంచీ మీదపడి గిల్లి పిపిగి కైపుచూపులతో చంపేశారు. నేను ఫలానా అని తెలిసిన ఓ అమ్మాయి నావెంటబడింది. సన్నంగా శలాగ్గా నాజూగ్గా ఎదిగిన ఆసుతి మెత్తని ఎత్తుపల్లాలు నాలోని 'లావా'ను రెచ్చగొట్టాయి. ఓ గంట గుంటూర్లోనే గడిపి తర్వాత కార్లోవెళ్ళి బస్సందుకున్నాను! చొరవలో పైచెయ్యి ఆడాళ్ళదే యిప్పుడు!

కె. ఎస్. రావు—రాజోలు

అబ్బ! నిండుమనిషి చూశారా? అంతంత లావు మొదళ్ళుంటాయా ఆడపిల్లకి (దీప)?

క్షేత్రాన్నిబట్టీ వేసే ఎరువుల్నిబట్టీ అంతకంటే బలంగా యెదుగుతాయి అక్కడక్కడ! ఆకర్షణ తప్పితే 'సుఖం' తక్కువగా వుంటుందక్కడ!



తొలిచిత్రాల్లో యింత ఎదుగుదలలేదీ పల్లవి పరువాల్లో. ఫ్రూట్‌జ్యూస్ బాగా పడుంటుంది కడుపులో, విస్తరించుకుంది ఒంటివి! కళలూరే ముఖాలకు కన్న దరగొట్టే ఎత్తులూ మూలలూ మరింత వైభవాన్ని సమకూరుస్తాయి. బాహు మూలాలనుంచి పైటతిరిగిన ఒంపువరకూ పరిశీలిస్తే పల్లవికూడా త్వరలో అగ్రనటుల ఆతిధ్యానికి రెడీ అవుతోందన్నది తేలుతుంది! 'పగడాల పడవ'లో!

ఎడిటోరియల్

శ్రీజగ్గయ్య విజయాన్ని కోరుకుంటోంది పరిశ్రమ

భారతజాతీయ కాంగ్రెస్ మరోసారి రెండుగా చీలిపోయిన తర్వాత యిరు వర్గాలూ మరోసారి ఆవూ దూడా గుర్తు కోసం కుస్తీకి దిగాయి. ఇందిరవర్గం తన బలాన్ని రుజువుచేసుకునేంతవరకూ ఆ గుర్తు బ్రహ్మానందరెడ్డి వర్గానికే దక్కుతుంది అంది ఎలక్షన్ కమీషన్.

కాగా యిప్పుడు భారతజాతీయ కాంగ్రెస్ బ్రహ్మానందరెడ్డిదేననీ, ఆవూ దూడా గుర్తుకూడా ఆయన వర్గానిదే అనీ ప్రస్తుతానికి ఖచ్చితంగా తేలిపోయింది.

తెలంగాణాలో చెన్నారెడ్డి అంజయ్య రాజమల్లు ప్రభృతులు ఇందిరవర్గంలోచేరి నప్పటికీ వారికి పేరున్నంతగా పలుకుబడి లేదని తెలుస్తోంది. ఒకటిరెండుసార్లు ప్రత్యేక తెలంగాణా ఉద్యమం లేవనెత్తి మధ్యలో ప్రజలఉత్సాహానికి భ్రష్టుపట్టించి పదవుల్లోకి పోయిన ఖ్యాతికూడా దక్కింది చెన్నారెడ్డిగారికి. రాయలసీమలో అమరనాధరెడ్డివంటి ఒకరిద్దరు ఇందిరవర్గానికి చెందినప్పటికీ సంజీవరెడ్డిగారి అనుయాయులచేతుల్లో ఇంది రకు చుక్కెదురుకాకపోదు. సర్కారు జిల్లాల్లో అతికొద్ది నియోజకవర్గాల్లో కమ్యూనిష్టులకూ మార్క్సిస్టులకూ పలుకుబడివుంది. ఈయిరు పార్టీలూ అటు జనతానో యిటు కాంగ్రెస్‌నో సపోర్టుచేసి వారిసపోర్టును సాధించుకుంటున్నాయి.

మొత్తం రాష్ట్రంలో లోగడ లోక్‌సభ ఎన్నికల్లోకంటె యిప్పుడు జనతాకు కాస్త పలుకుబడి పెరిగింది. ఇందుకుకారణం కాంగ్రెస్‌నుంచి విడిపోయి జనతాలో చేరిన పెద్దలే. వీరివల్ల జనతా ఎన్నిసీట్లు సాధించుకుంటుందన్నది ప్రస్తుతానికి అనుమానాస్పదమే. సంజయ్‌గాంధీ గుంటూరు వచ్చినప్పుడు ఆయనకు 'సరసురాళ్ళ'ను అప్పగించి ఆయనసేవలో తరించినవాళ్ళు కొందరు హాయిగా జనతాలో చేరిపోయారిప్పుడు. గమ్మత్తేమిటంటే ఎమర్జన్సీలో ఇందిరమ్మకు హంగుదార్లుగా నిలబడ్డవారిలో చాలామంది అప్పుడే జనతాలో చేరిపోయారు. జనతా ఎన్నికల్లో గెలవడం ముఖ్యంగా భావిస్తోందే తప్ప దానికి ఒకనీతీ ఒకఆశయమూ వున్నాయన్న కనీసభావన జనంలో చెదిరిపోయింది. అయినప్పటికీ కేంద్రంలో అధికారంలోవున్న పార్టీగనుక రకరకాలుగా ప్రజల్ని పల్టీకొట్టించి రాష్ట్రాన్ని దక్కించుకుందుకు చేతనైనంతవరకూ ప్రయత్నిస్తోంది. ప్రయత్నిస్తుంది. అధికారంలోకి రాలేకపోయినా ప్రధాన ప్రతిపక్షంగా రూపు దిద్దుకోవచ్చునేమో.

శ్రీ బ్రహ్మానందరెడ్డీ ముఖ్యమంత్రి వెంగళరావుగార్లు ప్రజాహృదయాల అనుపాన్లు తెలిసినవారు. 'ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటికాచేతచేసి' ఓట్లు రాబట్టుకోగలరు. అందునా ఇందిరమ్మ కూలిపోయినా ఆంధ్రదేశంలో యింకా కాంగ్రెస్ పేరు తుడిచిపెట్టుకునిపోలేదు. ఆవూ దూడా గుర్తు బ్రహ్మానందరెడ్డి వర్గానికి (కాంగ్రెస్‌కు) దక్కడం మరో ప్రధాన విషయం. కొత్త గుర్తయితే ఓటర్లు కన్‌ఫ్యూజ్ అయే అవకాశం ఏర్పడేది. ఇప్పుడా యిబ్బంది లేదు. కాగా రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డి జాతీయకాంగ్రెస్ గెలిచే అవకాశాలు బాగా గోచరిస్తున్నాయి. లకలుకలతో కీచులాటలతో ప్రజలదృష్టిలో భ్రష్టుపట్టిన కాంగ్రెస్‌యిమేజ్‌ని వీళ్ళు పునఃప్రతిష్ఠించడానికి తగ్గినంత ప్రచారం చెయ్యాలి. వివిధపార్టీల ఎత్తు పైఎత్తుల్నీ, చీలిపోయినవాళ్ళు జనతాలో దేనికోసంచేరిందీ బాహాటంగా బహిర్గతం చెయ్యగలగాలి. ఇంత ప్రచారం జరగనిదే, కేవలం కాంగ్రెస్ పేరు ఉపయోగించుకోవడంవల్ల ఒరిగేది వుండదు.

తెలుగు సినిమారంగంనుంచి శ్రీ కొంగర జగ్గయ్య జాతీయ కాంగ్రెస్ టిక్కెట్టు మీద దుగ్గిరాల నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్నారు. యీనెలాఖరున నామినేషను వేస్తున్నారు. లోగడ శ్రీ జగ్గయ్య ఒంగోలునుంచి పార్లమెంటు నియోజక వర్గంనుంచి పోటీచేసి దాదాపు తొంభై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందినవిషయం దేశానికి తెలిసిందే. శ్రీ జగ్గయ్య నటుడుగా ఎంత మహోన్నతుడో, ప్రజాహిత కార్యకలాపాల్లోనూ సామాజిక ప్రగతి సాధకుడుగానూ అంతటి వ్యక్తన్నది ప్రత్యేకించి చెప్పవవసరంలేదు. గత కొంతకాలంగా ఆయన కాంగ్రెస్‌రథచోదకుల్లో ఒకరుగా పరిగణింపబడుతున్నా, ఆయన స్వయానా అలనాటి జయప్రకాష్‌కు శిష్యులు. సోషలిష్టుగా గణనకెక్కిన వ్యక్తి. ఫిలిం పరిశ్రమలోగాని రాజకీయవర్గాల్లోగాని ఆయనకు విద్వేషులు లేరు. ప్రతిద్వంద్వులు లేరు. ఆయన ఓటమిని ఏ పార్టీకి చెందినవ్యక్తీ కూడా ఆశించడు. అంతటి అభిమానాన్ని పలురంగాలకు చెందిన పదుగురులోనూ సాధించుకున్నవ్యక్తులు కాగడావేసి గాలించినా మరొకరు కనబడరు. రాజకీయ కళారంగాల్లోనేకాదు, విద్యా వైజ్ఞానిక రంగాల్లోనూ సాహిత్యరంగంలోనూ ఆయన తనకు తానే సాటి. వెనుకబడిన వర్గాల్లోనూ హరిజనగిరిజనుల్లోనూ ఆయన అనన్యమైన ఆప్యాయతను సాధించుకున్నారు. సినిమాల్లో లక్షలు సంపాదించుకునే యీ వ్యక్తి ఆర్థికంగా ఎప్పుడూ అతి సామాన్యుడే అంటే అర్థంచేసుకోవచ్చు ఆ సులలిత సుందరవ్యక్తిత్వాన్నీ అమృతోపమానమైన హృదయాన్నీ. తమిళనాడులో ఎం. జి. ఆర్. ప్రజల్లో ఎంత ఘనఖ్యాతిని సమార్జించుకున్నారో తెలుగునాట శ్రీ జగ్గయ్యకూడా అంతగానూ వ్యక్తిత్వాన్ని సాధించుకున్నారు.

తెలుగు పరిశ్రమా పత్రికలూ ఆయన్ను బాగా ఎరిగినప్రజలూ ఆయన విజయాన్ని కాంక్షిస్తున్నారు. ఆయన విజయం తధ్యమేనన్నది ప్రతి హృదయానికి తెలిసినదే అయినా, విజయానికి మరింతగా సహకరించవలసిందిగా దుగ్గిరాల నియోజక వర్గాన్ని కోరుకుంటున్నారు.

ఏ రాజకీయపార్టీకీ కాగడా అనుబంధవ్యవస్థ కాదు. వ్యక్తిగా జగ్గయ్య గెలుపును మాత్రం కోరుకుంటోంది. అందుకు అనంతంగా సహకరించాలి దుగ్గిరాల ప్రజ.

పరకాయ ప్రవేశం

(7 వ పేజీ తరువాయి)

ఆయనా ఆ కథ కూడా!

అది నాకు తెలియదంటారా!

తెలిసి ఎందుకు చేసినట్టు?

నేను బాగుంటాననీ, ఆయనా ఆకథ బాగుండవనీ తెలుసు గనుక!

ఇంతకీ మీవాదం ఏమిటో నాకర్థం కావడం లేదు?

వాదం ఏదీ లేదిందులో! ఆయన నా స్నేహంవల్ల బాగుపడుతున్నారని మీ రంటున్నారు. నాజాగ్రత్తలు నేను తీసుకుంటూ నేను బాగుండడానికి నా ఎత్తులు నేను వేసుకుంటున్నాను!

కాని ఆయనే బాగుంటున్నారే?

ఏం బాగున్నాయట ఆతర్వాత ఆయన చిత్రాలు? ఏదీ అక్బర్ సలీం విడుదల చెయ్యలేదేమి?

చాణుక్య చంద్రగుప్త నుంచీ ఆయన పరువు పోయిందంటారా?

అది నేననకూడదు! కాని నాపేరే కాస్త పెరిగింది!

ఇలాటి మీ స్నేహం యింకా ఎంతకాలం కొనసాగుతుంది?

ఇంక కొనసాగదు. తరంమారింది. మేమూ మారాలి!

ఎప్పుడు మారతారు మీరు?

మేము మారం!

మరి!

మరీలేదు గిరీలేదు! మేము మారడం అన్నదీ మాబుద్ధులు మారడమన్నదీ యింక యీ వయస్సులో సాధ్యం కాదు!

తరం మారిందన్నప్పుడు, కనీసం మీరు కూడా మారడానికి ప్రయత్నించకూడదా?

మేం మామనస్తత్వాలతోనే బాగుండాలి! అది మాపధకం!

అంటే!

తరాన్ని ముందుకు నడవనివ్వకూడదు!

అందువల్ల మీకు లాభం?

అది స్థంభించినంత కాలమూ మేము పైనే వుంటాం!

థ్యాంక్స్! అర్థమైంది మీ పోకడ! వస్తాను! నమస్తే!

పరకాయ ప్రవేశం

"తరాన్ని ముందుకు నడవనివ్వకూడదు దాన్ని స్థంభింపజేస్తేనే మేము బాగుంటాం"

నమస్కారం నాగేశ్వర్రావుగారూ!

ఇటు తిరిగిందా బండి! రండి! ఏ జగత్కల్యాణం కోసం యిటు వచ్చినట్టు నారద మహర్షులు?

జమున అనేది యీమాట! మీరూ అంటున్నారా?

మిమ్మల్ని బాగా చదివిన ఎవరైనా అంటారు! తప్పేముంది, పొగడ్తే తప్ప తిట్టుకాదే!

ఏమైనా మీరు చిలిపికృష్ణుడు!

అది నాయుడుగారు పెట్టుకున్న పేరు. ఎంతైనా నాకు ఆత్మీయుడు!

మీరు ఆత్మవంచన 'చేసుకోరు. నాకు తెలుసు!

మహాత్ముడు గనుక నిజం ఒప్పుకుంటారు అప్పుడప్పుడైనా?

ఇంతకీ కాకా పడుతున్నారా? ఎద్దేవా చేస్తున్నారా?

మీరు చిలిపికృష్ణుడు మీరు ఆత్మీయుడు మీరు మహాత్ముడు అంటున్నాను. ఇందులో ఎద్దేవా ఏముంది?

అవి నిర్మాతలు తమ చిత్రాలకు పెట్టుకున్న పేర్లు!

మిమ్మల్ని ఆపేర్లతో కాకాపట్టడం కాదన్న మాట?

పడితే పట్టి వుండచ్చు. నామీద అలాటి టైటిల్స్ బాగా పేల్తాయి ప్రజల్లో అని వాళ్ళ నమ్మకం కావచ్చుగా?

పేలాయా?

పేలకపోతే అది వాళ్ళ బేడ్ లక్!

పేలితే?

వాళ్ళ గుడ్ లక్!

మీకేమీ లేదన్న మాట?

ఎందుకుండదు? నా చిత్రాలు బాగా పోతే నాకు మాత్రం గర్వంగా వుండదూ?

క్షేత్రయ్య సెక్రెటరీ రాజారమేష్ వంటి చిత్రాలు మీకెంత గర్వాన్ని కలిగించాయి?

వ్యక్తిగతంగా నాకు అసంతృప్తిని కలిగించలేదు!

ఆ నిర్మాతలు నష్టపోయారన్న సంతృప్తి బాగా మిగిలిందన్నమాట!

నా నిర్మాతలెప్పటికీ నష్టపోరు!

మీ నుంచి మరో దసరాబుల్లోడు మూగమనసుల్లాటి చిత్రాలు ఎప్పుడొస్తాయి?

అలాటి టేస్టున్న నిర్మాతలు తీసినప్పుడు!

ఇప్పుడున్న నిర్మాతలకు టేస్టు లేదంటారా?

అది నేనెందుకనాలి! వాళ్ళు తీసే చిత్రాలు చెప్పడంలేదూ?

కొన్ని చిత్రాలు హిట్ కాక పోవచ్చు. అంతమాత్రంచేత టేస్టు లేదనవచ్చునా? ఉదాహరణకు మీ సుడిగుండాలు మీకు టేస్టు లేకనే తీశారా?

మన టేస్టు ప్రజలకి పట్టలేదు!

అలాగే కొందరి కొందరి కొన్ని కొన్ని చిత్రాలు ప్రజలకు పట్టివుండక పోవచ్చుగా?

కావచ్చు!

చిలిపికృష్ణుడు టేస్టుండి తీసిన చిత్రమంటారా? టేస్టులేక తీసిన చిత్రమంటారా?

నాకోసం తీసిన చిత్రం. నేను గంతులెయ్యాలనీ చిందులెయ్యాలనీ అప్పుడే జనం విరగబడి చూస్తారనీ యింకా నమ్మకం వుంది నిర్మాతల్లో!

ఆ నమ్మకంలో నిజం వుందంటారా?

పదేళ్ళకి ముందుకీ యిప్పటికీ నావయస్సులో తేడాలేదూ! అది గమనించడంలేదు నిర్మాతలు!

పోనీ వాళ్ళు గమనించకపోతే పోయారు, మీరు చెప్పకూడదూ యిప్పుడు "నామీద గంతులూ చిందులూ పేలవ"ని?

అప్పుడు ఎవరిమీద పేల్తాయని వాళ్ళు ఆలోచనలో పడతారు. అది మనకు శ్రేయస్కరం కాదుగదా!

మీరు హాయిగా క్షేత్రయ్యలూ వేమనలూ చేసుకోవచ్చుగా!

క్షేత్రయ్య హిట్టయితే వేమన చేసి వుండేవాణ్ణే. యీ గంతులూ చిందులూ నాకుమాత్రం యిష్టమా?

క్షేత్రయ్య హిట్ కాకపోవడం ఎవరి దురదృష్టమంటారు?

ముమ్మాటికీ ప్రేక్షకులది!

ఎందువల్ల?

వాళ్ళు అది చూడలేదుగనుకనే యీగంతులూ చిందులూ చూడక తప్పడం లేదు. చేసుకున్నవాళ్ళకి చేసుకున్నంత!

యీ గంతులూ చిందులూకూడా చూడ్డం లేదుగా?

మరి ఏం చూస్తున్నారిప్పుడు? ఏం కావాలిట?

నక్కమీద పారేసి బ్లౌజుహుక్స్ పగలదీస్తే అటూయిటూ ఎత్తులెత్తులుగా పాకిపోయే ఎత్తుల్ని, లంగా లాగేస్తే బలంబలంగా బరువు బరువుగా ఫెళఫెళ్ళాడే కొత్తల్ని!



తిండిలో మార్పు స్వేచ్ఛలో తీపో తెలియదుగాని అబ్బాయిలకంటె అమ్మాయిలకే తొందరెక్కువై పోతోందీ రోజుల్లో. మగాడు కాస్త ముందుకో వెనక్కో వంచితే చాలు ఫెర్ఫెక్ట్గా రెడీ అయిపోయి అర్జంటుగా నేలవాలి కాళ్ళు విప్పేస్తున్నారు. ఎంత కొత్త కుర్రాడికైనా 'దారి' కోసం తంటాలు పడాల్సిన ఖర్మలేదు! 'సూర్య చంద్రులు'లో చూస్తారు లత చంద్రమోహన్కి ఎంత 'దారి' స్తుందన్నది ప్రేక్షకులు!

అవి నాకెక్కణ్ణుంచి వస్తాయి?

మీకు రావుగనుకనే మీరిప్పటి సినిమాలకి పనికిరారంటున్నాను?

మరి తక్కిన హీరోలు ఎందుకు పనికొస్తున్నట్టు?

ఆ ఎత్తులకీ కొత్తలకీ పనికొచ్చే కుర్రతనం కాస్త వుండడం వల్ల. వాటితో ఆడుకోగల చేవ కొంత కనిపిస్తుండడం వల్ల?

అలాంటప్పుడు రామారావుగారి చిత్రాలుకూడా నా చిత్రాల్లాగే ఎగిరిపోవాలిగా! ఆయన కుర్రవాడా నా కంటె?

అదీమాట! దార్లోకొచ్చారిప్పుడు! వయస్సు ముదిరినా కండలు కులుకుతాయాయనలో! అది వయస్సును కాస్త కప్పిపుచ్చుతుంది. మీరు అలాకాదే!

అదొక్కటే కారణం అంటారా ఆయన చిత్రాలు హిట్ కావడానికి?

ఇంకో కారణం కూడా వుంది!

ఏమిటది?

మీరూ ఆయనా ఒకటవడం!

అయితే వచ్చిన ముప్పేమిటి?

మీ స్నేహంతో ఆయన తన పేరు పెంచుకున్నారు!

నా పేరెందుకు పెరగలేదు?

ఆయనా మీరూ కలిసినిలబడ్డనాడు—అంటే పూర్వం—దండలన్నీ ఎవరికెక్కువగా పడ్డాయంటారు?

ఆయనకే! అది నాతక్కువతనం కాదు, ఆయన పనిగట్టుకుని ఏర్పాటుచేయించుకుని వేయించుకునే వారు!

ఏదైతేనేం? దండ లెక్కువగా ఆయనకే పడేవి కదా! ఏర్పాటు చేయించుకుని వేయించుకునే వారు గదా?

అవును!

ఇప్పుడూ అలాటి ఏర్పాట్లూ రాజకీయాలే నడుపుతున్నారాయన మీ స్నేహంతో!

నా స్నేహం ఆయన అభివృద్ధికి ఉపకరిస్తోందంటే నేనొప్పుకోను. నావల్ల ఆయన బాగుపడతాడనుకుంటే ఛస్తే ఒప్పుకుని వుండేవాణ్ణికాను చాణుక్య చంద్రగుప్తకు!

అసలు చాణుక్య చంద్రగుప్తకు మీరు ఎందుకు ఒప్పుకున్నట్టు?

ముమ్మాటికి ఆయన అంతస్తు పెంచడానికి కాదు!

మరి?

మరి ఏమిటి నాముఖం! ఏమైందట ఆ చిత్రం?

ఫెయిలయింది!

ఎందుకయిందిట?

బాగుండక!

ఎవరు బాగుండలేదు?

(తరువాయి 6 వ పేజీలో)



ఆడపిల్ల ఆలోచనలో పడిందా అర్థం చేసుకోవచ్చు ఆమెకు కావలసిందేమిటో. ఎలక సిద్ధంగానే వుంటుంది బోను 'రారమ్మన్న' ఆహ్వాన పత్రిక అందించాలేగాని. ఈ 'అనామిక' ఏ అడివిలో ఎంత స్వేచ్ఛతో పెరిగిందో ఏమోగాని ఎత్తరగా ఎదిగిన ప్రతి కండలోనూ కనిపిస్తున్నాయి పెద్దపెద్ద పిరగకదుంపలు! పి. ఎస్. ఆర్. వారి 'అడవిమనుష'ల్లో చూడండి!

నిప్పు రవ్వలు

అంతర్జాతీయ ఫిల్మోత్సవం ముగిసింది తెలుగు ఫిల్మోత్సవానికి చెందిన సమీక్షలివి!



పానుపంత విశాలంగా పరిచింది విగ్రహాన్ని జయచిత్ర. 'అన్‌డ్రెస్' చెయ్యవలసిన అవసరం లేకుండానే 'బిళ్ళ' ఎక్కడుందో పసిగట్టేశాడు కృష్ణ. ఆ 'బిళ్ళ' తీసుకుంటాడా అంతకంటే రుచులూరే మరో 'బిళ్ళ' కోసం గాలిస్తాడా అన్నది 'ముగ్గురూ ముగ్గురే' చిత్రం చూస్తే తప్ప చెప్పలేం!



పల్చగా ఎదిగిన ఆడపిల్ల ఊపుకి అవకాశం ఎక్కువిస్తుంది. 'దొంగలకు దొంగలో' జయప్రదమీద విరిగినట్టు విరగదిక్కడ జయచిత్రమీద యీ బెడ్. ఎత్తరగా ఎదిగిన ఎత్తుల్నీ లోతుల్నీ ఆక్రమించుకోవడానికే పడుతుంది పది నిముషాలు. ఆ తర్వాత అతడూగాలేగాని ఆమె వూగే ఛాన్సు తక్కువ. అయినా చూద్దాం యీ పొంకాలకు 'ప్రతిభ'ను కూడా జోడిస్తుందేమో జయచిత్ర 'ముగ్గురు మగ్గురే'లో!

సంక్రాంతి చిత్రాలు

మద్రాసులో అంతర్జాతీయ ఫిల్మోత్సవం జనవరి 17వ తేదీతో ముగిసింది. అక్కడనుంచి ప్రారంభమైంది 'తెలుగు ఫిల్మోత్సవం'! నిజానికి తెలుగు ఫిల్మోత్సవం కాదు. ఫిల్మోత్సవం మాదిరిగా వరసగా, విడుదలౌతున్న, అయిన తెలుగు చిత్రాల్ని చూసెయ్యవలసి వచ్చింది పాత్రికేయులు!

మేలుకొలుపు చిలిపి కృష్ణుడు నాయుడుబావ ఇంద్రధనుస్సు సంక్రాంతికి మొదటి 'బంచ్'గా విడుదల అయాయి. జనవరిలో రెండో 'బంచ్' చిత్రాలకు 'నిండుమనిషి' ప్రారంభోత్సవం జరిపింది. ఆ తర్వాత వరసగా పట్నవాసం చిరంజీవి రాంబాబు సూర్య చంద్రులు వగైరా నడుస్తాయి!

ఈ చిత్రాల్లో కొన్ని చౌకబారు చిత్రాలూ వున్నాయి. కొన్ని మేలిరకం చిత్రాలూ వున్నాయి. మేలిరకం చిత్రాల్లో చౌకబారు దృశ్యాలున్నట్టే చౌకబారు చిత్రాల్లో 'మేలిమి బంగారం' లాటి సంఘటనలూ వున్నాయి.

మేలుకొలుపు

భాస్కరచిత్రవారి 'మేలుకొలుపు' ఉదాత్త భావ, భావనా సమ్మిళితం. తన చిత్రాల్లో ఏదో ఒక 'ఆశయాన్ని' చెప్పాలన్న తృష్ణ స్వతస్సిద్ధంగా తొలి నుంచీ వుంది శ్రీ పుండరీకాక్షయ్యకు. నేలవిడిచి సాము చక్కనికథా లేకుండా చిత్రం తియ్యరాయన. కమర్షియల్ యాస్పెక్ట్స్ కంటె ఆయనలో ఉదాత్తమైన అభిరుచే ప్రథమగణ్యంగా కనిపిస్తుంది. పెంపకమూ సరైన శిక్షణా లోపించిన పిల్లలజీవితాలు ఏ అడ్డదార్లు పడతాయో, శిక్షణలో పెరిగిన పిల్లలు ఎంతచక్కటి పౌరులు కాగలరో 'చక్కని చిక్కని కథ'లో చెప్పగలిగారు నిర్మాతలు 'మేలుకొలుపు'లో. ఈ చిత్రానికి హిందీ చిత్రం జాగృతి ఆధారమట! రాజకీయాలూ రాజకీయవాదులూ దేశాన్నీ ప్రజల్నీ మాత్రమే పీడించుకు తినడంలేదు, భావిభారత పౌరుల్నికూడా సర్వనాశనంచేస్తున్నారు అన్న నిశితమైన నిత్యసత్యాన్ని నిర్భయంగా నిర్వచించింది యీచిత్రం. కథానాయకుడు రామారావూ (ఇన్‌స్పెక్టరు) కథానాయకి కె. ఆర్. విజయ బాధ్యతగల వ్యక్తులుగా దేశహితైషులుగా బాలలపురోభివృద్ధిని కాంక్షించిన పాత్రలలో ఉదాత్తంగా భాసించారు. ఇలాటి ఒక ఇన్‌స్పెక్టరు పాత్రలో రామారావుగారు ఇంత రిస్ట్రెయిన్డ్‌గా యింతకు ముందెప్పుడూ నటించలేదు. అందుకు ఎవర్ని అభినందించాలన్నది మనకు తెలియదు. శిక్షణాలయంలో, బాలల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్న మాతృత్వ స్థానంలో కె. ఆర్. విజయ అమృతోపమానంగా నటించింది. ఇంత చక్కటి చిత్రంలో యీనాటి ప్రేక్షకుడు కోరుకునే 'సినిమా పాళ్ళు' కొన్ని తక్కువ కనిపిస్తాయి. అది చిత్రానికి ఆర్థికంగా ఏమైనా యిబ్బంది కలిగించవచ్చునేమోగాని నిజానికి ఆశయాలున్న వాళ్ళు హర్షించవలసిన చిత్రం అని ఒప్పుకోవాలి. ఇన్‌స్పెక్టరుతోనూ క్షుద్రరాజకీయవాదులతోనూ తదితర పాత్రలతోనూ కె.ఆర్. విజయ పలికిన ప్రతిపలుకూ ప్రతి ఎక్స్‌ప్రెషనూ చిరస్మరణీయాలు. దర్శకుడు బి. వి. ప్రసాద్‌ను ప్రత్యేకించి అభినందించవచ్చు.

నాయుడు బావ శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మించినది. చిలిపికృష్ణుడు శ్రీ రామానాయుడు నిర్మించినది. వివిధ కారణాలుగా యీరెండు చిత్రాలనూ కూడా నిర్మాతలు మద్రాసులోని పాత్రికేయులకు చూపలేకపోయారు. ఇందుకు ఒక కారణం పాత్రికేయులందరూ అంతర్జాతీయ ఫిల్మోత్సవంలో మునిగి వున్నారని నిర్మాతలు అనుకోవడం. ఎం. ఎస్. రెడ్డిగారి నాయుడుబావ యదార్థానికి మార్చిలో విడుదల కావలసిన చిత్రం. కాని అర్జంటుగా పూర్తిచేసి సంక్రాంతికి డిస్ట్రిబ్యూటరుకు యివ్వవలసి వచ్చింది. ఆ హడావిడిలో ఆయన ఎప్పటిలా పత్రికల వారికి అతిథ్యమిచ్చి చిత్రాన్ని చూపలేకపోయారు.

నాయుడుబావ చిలిపికృష్ణుడు

చిలిపికృష్ణుడు చిత్రానికి వసూళ్ళు బాగున్నాయంటున్నారు. కాని పత్రికల పాఠకులు వ్రాసే ఉత్తరాల్నిబట్టీ, ప్రజల నుంచి వింటున్న వ్యాఖ్యలనుబట్టీ చిత్రం శ్రీ రామానాయుడికి అంతగా పేరు తేలేదనిపిస్తోంది. నాగేశ్వరరావుకు కూడా 'విమర్శలు' తప్పితే కొత్తగా ఘనమైన పేరేదీ తేలేదు. మొత్తంమీద విమర్శలన్నవి ఎంత జోరుగా వస్తున్నా వసూళ్ళ మాత్రం నిర్మాతకు సంతృప్తిగా వున్నట్టుగా వినిపిస్తోంది. శ్రీ నాయుడుకి సోగ్గాడు సావాసగాళ్ళు తెచ్చినంత ప్రఖ్యాతిని మొరటోడు చిలిపికృష్ణుడు తేలేదనడం నిర్వివాదాంశం.

పోతే, ఎం. ఎస్. రెడ్డిగారి 'నాయుడు బావ' కొత్త సంచలన కారణమే అయింది మద్రాసులో. ఆయన గత చిత్రాల చరిత్రనుబట్టి యీచిత్రాన్ని కూడా ఎవరూ అంతగా ఆశించలేదు. దర్శకుడు శ్రీ పి. సి. రెడ్డికి కూడా యిటీవలి చరిత్రలో ఘనప్రశస్తి ఏదీ లేదు. ఈ పరిస్థితుల్లో యీచిత్రం విడుదలై అంతోయింతో జనాకర్షణకు నోచుకుందన్నది వినగానే ఆశ్చర్యంతో బాటు ఆనందంకూడా కలిగింది రెడ్డిగారి వ్యక్తిత్వం తెలిసిన సన్నిహితులకు. చిత్రం బాగా నడుస్తోంది. యీ 'నిలకడ'లో పద్మం ఒక విధంగా శోభన్‌బాబు అదృష్టం కూడా అంటున్నారు. చిత్రానికి ఎస్సెట్సు జయప్రద జయసుధ అని కూడా అంటున్నారు. మొత్తంమీద '78 కౌముదీ సంస్థకు శుభప్రదంగా ప్రారంభమైంది.

ఇంద్రధనుస్సు

చిలిపికృష్ణుడు నాయుడుబావ మేలుకొలుపు చిత్రాల్ని అన్నివిధాలుగానూ డామినేట్‌చేసి కూర్చుంది ఇంద్రధనుస్సుచిత్రం. ఇందులో నవరసాలూ సమపాళ్ళలో పడ్డాయి. శారద ద్విపాత్రాభినయం, కృష్ణ చలాకీతనం, రెండవ భాగంలో చక్కటి నటుడుగా రాణించడం, దర్శకుడి ఉ[illegible] విజయానికి కారణాలు. హీరో ప్రేమించి పెళ్ళాడదామనుకు[illegible] పిల్ల అతడికి [illegible]క్క పోగా అర్థాంతరంగా అస్తమించడం, సరిగ్గా అదే పోలికలుగల మరొక పిల్లను హీరో మరొకచోట కలుసుకోవడం, యీ పిల్లఅక్కను హీరో అన్నగారు ప్రేమించి మోసంచేసి ఆమె చావుకు కారణం కావడం, అక్క చావుకు కారణమైన 'ధనమదాంధత' పట్ల చెల్లెలికి ఏవగింపు ఏర్పడ్డమూ, చివరికి హీరోలోని ఉదాత్తతను అర్థం చేసుకుని అతణ్ణి వివాహం చేసుకోవడమూ ఇంద్రధనుస్సులోని సంగ్రహగాథ. ఎన్నోమలుపులూ సెంటిమెంటూ ప్రధానంగాగల యీ కథను తెరకెక్కించడంలో మరెన్నో మెరుగులూ మురిపాలూ రంగరించి గుదిగుచ్చారు నిర్మాతలూ దర్శకుడు బాపయ్యా. ఫస్టు హాఫ్‌లోని శారదనూ సెకండ్‌హాఫ్‌లోని శారదనూ మధ్యలో వచ్చివెళ్ళిన కాంచననూ ఆద్యంతమూ కృష్ణనూ ఎవర్నీ ఏ సంఘటననూ మరచిపోలేము చిత్రం చూసి బయటకు వచ్చాక. మొత్తంమీద కొత్త నిర్మాతలు నిర్మించిన యీచిత్రం 'పెద్ద' వాళ్ళ పెద్ద పెద్ద చిత్రాల్ని అదరగొట్టింది, కొడుతోంది.

నిండుమనిషి

